# విజయవాడ నగర పోలీసు కమిషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ:24.01.2022.**

## 73వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా ట్రాఫిక్ ఏర్పాట్లు

ది.26.01.2022వ తేదీన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం విజయవాడలో జరుగు 73వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంధర్బంగా గౌరవ నీయులైన రాష్ట్ర గవర్నర్ గారు మరియు గౌరవ నీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, మంత్రులు, ఇతర ముఖ్య అతిధులు,వచ్చు సందర్బముగా ఈ క్రింది పేర్కొనబడిన ప్రధాన కూడళ్లలోప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండు నిమిత్తం 26.01.2022వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు ట్రాఫిక్ ను కొద్దిపాటిగ మళ్ళించడం జరుగుతుంది. కావున ప్రజలందరు సహకరించవలసిందిగా కోరుచున్నము.

**సాధారణ ప్రజలకు సూచనలు:**

1. ఉదయం 7 గంటల నుండి కంట్రోల్ రూమ్ వైపు నుండి బెంజ్ సర్కిల్ వైపుకు వెళ్ళు అన్నీ వాహనములను.
   - ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్ , విజయ టాకీస్, చుట్టుగుంట, పడవలరేవు, గుణదల, రామవరప్పాడు మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లింపబడును.
   - ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి బందర్ లాకులు, రాఘవయ్య పార్క్, పాత ఫైర్ స్టేషన్ రోడ్, అమెరికన్ హాస్పిటల్, మసీద్ రోడ్ ,నేతాజీ బ్రిడ్జ్, గీతానగర్, స్క్యూ బ్రిడ్జ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు పంపబడును.
2. బెంజ్ సర్కిల్ వైపు నుండి M.G రోడ్ వైపుకు వచ్చు వాహనములను బెంజ్ సర్కిల్ నుండి ఫకీర్ గూడెం – స్క్యూ బ్రిడ్జ్ - నేతాజీ బ్రిడ్జ్ - బస్టాండ్ వైపుకి మళ్ళించడం జరుగుతుంది. పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా బెంజ్ సర్కిల్ వైపునుండి M.G రోడ్ వైపుకు వచ్చు కార్లు, ద్విచక్ర వాహనములను అనుమతించడం జరుగుతుంది.
3. రెడ్ సర్కిల్ నుండి ఆర్.టి.ఎ. జంక్షన్ మరియు శిఖామణి సెంటర్ నుండి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనములు అనుమతించబడవు.
4. బెంజ్ సర్కిల్ నుండి డి.సి.పి. బంగ్లా కూడలి వరకు**( యం. జి. రోడ్ నందు )** ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతింపబడును

**ఆర్. టి.సి. బస్సులు మళ్లింపుల మార్గము:**

1. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్.టి.సి "వై" జంక్షను నుండి బెంజ్ సర్కిల్ వైపుకు M.G రోడ్ లో ఆర్.టి.సి బస్సులు అనుమతించబడవు. సదరు బస్సులు ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్ , విజయ టాకీస్, చుట్టుగుంట, పడవలరేవు, గుణదల, రామవరప్పాడు మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లింపబడును.

2. ఆర్.టి.సి బస్సులు బెంజ్ సర్కిల్ నుండి Old PCR వరకు M.G రోడ్ లో 07.00 గంటల నుండి మధ్యానం 12 గంటల వరకు అనుమతించ బడవు. సదరు బస్సులు గుంటూర్ బస్ స్టాప్ – కృష్ణలంక పోలీసు స్టేషన్ మీదుగా బస్ స్టాండ్ వైపుకు మళ్లింపబడును.

3. ఆర్.టి.సి. "వై" జంక్షను నుండి బందరు రోడ్డు మరియు రూట్ .నెం.5 లో వెళ్ళు ఆర్.టి.సి. సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్ళి అక్కడనుండి బెంజ్ సర్కిలు వైపుకు వెళ్లవలయును.

**ఆహ్వానితులకు ప్రత్యేక సూచనలు**

**"AA, A1, A2, B1, B2"పాస్ కలిగిన ఆహ్వానితుల సౌకర్యార్ధం, వారి వాహనములు ఇందిరా గాంధీ స్టేడియంకు వచ్చు మార్గములు, ప్రవేశించవలసిన ద్వారములు మరియు పార్కింగ్ ప్రదేశములు ఈ క్రింది విధముగా కల్పించడమైనది.**

1.**''AA పాస్''**కలిగిన వారు గేట్ నం. 3 (ఫుడ్ కోర్ట్) నుండి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలు పార్కింగ్ చేయవలెను.

2. **"A1, మరియు A2"**పాస్ కలిగిన వారు గేట్ నం. 4 (మీ సేవ వద్ద ఉన్నది) ద్వారా లోపలికి ప్రవేశించి వారి వాహనములను హ్యాండ్ బాల్ గ్రౌండ్ నందు పార్కింగ్ చేయవలెను.

3. **"B1, B2 మరియు పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు "** పాస్ కలిగిన వారు గేట్ నం. 2 ద్వారా ప్రవేశించి అచ్చట ఫుట్ బాల్ గ్రౌండ్ నందు లేదా స్టెడియం కు ఎదురుగా వున్న అర్మేడ్ రిజర్వు గ్రౌండ్ నందు పార్క్ చేయవలెను.

4. మీడియా మరియు పాత్రికేయులు గేట్ నెం.2 ద్వారా స్టేడియమ్ లోపలికి అనుమతించబడును. వీరు తప్పనిసరిగా ఫోటో ఆక్రిడేషన్ కార్డు కానీ ఫోటో ఐ.డి. కలిగిన కార్డ్ కానీ ధరించవలసినదిగా విజ్ఞప్తి.

5. పాసులు కలిగిన ఆహ్వానితులు ఉదయం 7.45 నిముషాల లోపు స్టేడియం వద్దకు చేరుకోవాలి .

73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కోవిడ్-19 నియమ నిబంధనలను అనుసరించి జరుపుటకు ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది.

**పోలీస్ కమిషనర్,**

**విజయవాడ సిటీ.**